సన్నబియ్యం పంపిణీ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టరేట్ విజయేందర్ రెడ్డి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, అధికారులు

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 27 : ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ప్రారంభిస్తున్న సన్న బియ్యం పంపిణీని అధికారులు, కాంట్రాక్టర్లు, రేషన్ డీలర్లు సమష్టిగా పని చేసి, సకాలంలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి గోదాం ఇన్‌చార్జిలు, రేషన్ డీలర్లు, హమాలీలకు సూచించారు. కలెక్టరేట్‌లో గురువారం సన్నబియ్యం పంపిణీపై అడిషనల్ కలెక్టర్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సుగుణబాయి గోడౌన్ ఇన్‌చార్జిలు, కాంట్రాక్టర్లు, రేషన్ డీలర్లు, హమాలీలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. స్టేజీ – 2 ట్రాన్స్‌పోర్టు ద్వారా సకాలంలో సన్నబియ్యం రేషన్‌షాపులకు తరలించాలని గోదాం ఇన్‌చార్జిలను ఆదేశించారు. అవసరమైతే కాంట్రాక్టర్‌కి అదనంగా వాహనాలను సమకూర్చాలని సూచించారు. డీలర్లు తూకంలో ఎటువంటి తేడా లేకుడా లబ్దిదారులకు అందజేయాలన్నారు. హమాలీలు సమయపాలన పాటించి, మార్చి 30 లోపు రేషన్ డీలర్లకు బియ్యం అందేలా చూడాలని ఆదేశించారు. పంపిణీలో ఏదైనా అవకతవకలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

సెర్ఫ్ కార్యక్రమాలపై .. పంచాయతీరాజ్ కార్యదర్శి సమీక్ష

సెర్ఫ్ కార్యక్రమాలపై సెర్ఫ్ సీఈఓ దివ్యతో కలిసి పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్ గురువారం కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, డీఆర్డీవో సాంబశివరావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణబాయి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి చంద్రకళ, డీఈవో విజయ కుమారి, ఎల్డీఎం శివప్రసాద్, మెప్మా పీడీ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి లోకేశ్‌కుమార్ సెర్ఫ్ సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కట్టుదటమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు.

జర్నలిస్ట్ గంగారంను విడుదల చేయాలి

ఐఎఫ్‌టీయూ జాతీయ కార్యదర్శి షేక్ షావలి

జవహర్‌నగర్ : ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా నిలిస్తూ సమస్యలపై గలమెత్తే జర్నలిస్టులపై ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించడం సిగ్గుచేటని, వాస్తవాలను వెలికితీసిన జర్నలిస్ట్ గంగారాంను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఎఫ్‌టీయూ జాతీయ కార్యదర్శి షేక్ షావలి ఖండించారు. పదో తరగతి గణిత ప్రశ్నాపత్రం లీకేజీకి సంబంధించిన వార్తను కుటుంబ యాప్‌లో ప్రచురించినందుకు గంగారంను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ గురువారం షేక్ షావలి ప్రకటన విడుదల చేశారు. కామారెడ్డిలోని జుక్కల్ పోలీసులు ఇంట్లో ఉన్న జర్నలిస్ట్ గంగారాంను విచారణ పేరుతో బయటకు తీసుకెళ్లి అరెస్ట్ చేయడం పత్రిక స్వేచ్ఛ, భావ వ్యక్తీకరణపై జరిగిన దాడేనని, కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు స్వేచ్ఛ లేదా.. అంటూ ప్రశ్నించారు. అసలు సూత్రధారులను అరెస్ట్ చేయకుండా వాస్తవాలను ప్రచురించిన జర్నలిస్ట్ గంగారాంను అరెస్ట్ చేయడం ఏంటని, భేషరత్‌గా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ కుతీవ్ర గాయాలు

కీసర : రోడ్డు ప్రమాదంలో ఓ మహిళకు తీవ్ర గాయాలైన ఘటన కీసర పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. కీసర పోలీసుల కథనం ప్రకారం.. మహారాష్ట్రకు చెందిన వీణ మండల కేంద్రానికి బతుకుదెరువుకోసం వచ్చింది. కీసరలోని నర్సరీలో కూలీగా పనిచేస్తున్నది. గురువారం ఉదయం పనికి వెళ్లడానికి టిఫిన్ కట్టుకొని నడుచుకుంటూ వెళ్తుతున్నది. శ్రీ బంగారు మైసమ్మ ఆలయం వద్ద వెనుక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీ కొట్టింది. రక్తపు మడుగులో పడి అపస్మారక స్థితికి వెళ్లింది. విషయం తెలుసుకున్న స్థానికులు చికిత్స నిమిత్తం 108 ఆంబులెన్స్‌లో గాంధీ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

'దాసోజు'కు శుభాకాంక్షలు

మేడ్చల్ : నూతనంగా బీఆర్ఎస్ తరుపున ఎమ్మెల్సీగా ఎన్నికైన దాసోజు శ్రవణ్ కుమార్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మేడ్చల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గురువారం కలిసి, శుభాకాంక్షలు తెలిపారు.

డేవిడ్ ఫ్రాన్సిస్‌కు మాస్టర్స్ గేమ్స్ అవార్డు

నేరేడ్‌మెట్ : రాష్ట్ర స్థాయిలో బంగారు పథకాలు సాధించినందుకుగాను డేవిడ్ ఫ్రాన్సిస్‌కు మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అవార్డ్‌ను అందిస్తున్నామని అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం ఎల్బీ స్టేడియంలోని ఒలింపిక్ భవనలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డేవిడ్ ఫ్రాన్సిస్‌కు అవార్డు అందజేశారు.

కార్యక్రమంలో మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ కార్యదర్శి రామారావు, ఒలింపిక్స్ కార్యదర్శి మల్లారెడ్డి, ఆల్ ఇండియా మాస్టర్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి క్రీడాకారులు డేవిడ్ ఫ్రాన్సిస్‌ను సన్మానించారు.

గురుకుల్‌కు పూర్వవైభవం తేవాలి



పోస్ట్ ఆఫీస్ వద్ద ఉత్తరాలు పోస్ట్ చేస్తున్న పూర్వ విద్యార్థులు

ఘట్ కేసర్, మార్చి 27 : ఘట్‌కేసర్ గురుకుల్ విద్యాలయానికి పూర్వ వైభవం కల్పించే వరకు పోరాడుతూనే ఉంటామని గురుకుల్ పూర్వ విద్యార్థి అబ్బసాని యాదగిరి యాదవ్ తెలిపారు. ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉత్తరాల ఉద్యమంలో భాగంగా 50వ రోజున గురుకుల్ పూర్వ విద్యార్థి జమ్ముల నరేందర్ రావు ఉత్తరాలను సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలకు పోస్ట్ కార్డులు పంపించారు. యాదగిరి యాదవ్ మాట్లాడుతూ.. వేలాది మంది పేద విద్యార్థులకు విద్యను అందించిన గురుకుల్ విద్యాలయం నేడు శిథిలావస్థకు చేరుకుందని, వేలాది మంది జీవితంలో వెలుగులు నింపిన గురుకుల్ విద్యాలయం ఆస్తులను కాపాడాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాండురంగం, బాలకృష్ణ, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కూతడి రవీందర్, మాజీ వార్డు సభ్యులు కొత్తకొండ వెంకటేశ్, సీపీఎం నాయకురాలు సబితా, ఎండీ సిరాజ్, కంది ప్రేమ్ కుమార్, బచ్చు నగేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఘట్ కేసర్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న మహిపాల్ రెడ్డి

ఎల్ ఆర్ ఎస్‌పై .. స్పష్టత ఇవ్వాలి

ఘట్ కేసర్, మార్చి 27: ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే ఎల్ఆర్ఎస్ పథకం పై అధికారులు ప్రజలకు స్పష్టత యివ్వాలని ఘట్ కేసర్ మున్సిపల్ కమిషనర్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. పేద ప్రజలు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించాక పలు కారణాలతో తిరస్కరించి చెల్లించిన రుసుములో 10 శాతం కోత విధించి ఇవ్వడం సరికాదన్నారు. ప్రజల పట్ల వివక్షత చూపకుండా ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించే ముందు భూమి పత్రాలను స్పష్టతగా చూసుకున్న తర్వాతనే చెల్లించేందుకు అనుమతి యివ్వాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, విక్రాంత్ రెడ్డి, అనిల్ రెడ్డి ఉన్నారు.

ఆటిజం, క్యాన్సర్‌పై అవగాహన

మేడ్చల్ : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్‌పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆటిజం, క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. డాక్టర్ నబత్ లఖానీ, డాక్టర్ శ్యామా లఖానీ మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేయవచ్చన్నారు. క్యాన్సర్‌ను లక్షణాలు, నివారణపై అవగాహన కల్పించారు. టిజంపై లక్షణాలు, చికిత్సపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి శ్రీ టీవీ రెడ్డి, డైరెక్టర్ సరోజా రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. చంద్ర శేఖర్ రెడ్డి, పీఆర్వో రవిసుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఆసం రాజేశ్ పాల్గొన్నారు.

హోటళ్లలో తనిఖీలు

మేడ్చల్ కలెక్టరేట్ : దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని సంతోష్ దాబా, బిర్యానీ, కబాబ్ హోటళ్లలో మున్సిపాలిటీ కమిషర్ నాగమణి సిబ్బందితో కలిసి గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గోధుమ పిండి, మైదా సరుకుల్లో పురుగులు, అపరిశుభ్రంగా ఉన్న వంట గదులను గుర్తించారు. నిర్వాహకులకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. నాణ్యతారహితం సరుకులు ఉన్న సంతోష్ దాబాకు రూ.4వేలు, అపరిశుభ్రంగా ఉన్న బిర్యానీ కబాబ్ హోటల్ రూ.వెయ్యి జరిమానా విధించారు.

తై బజార్ వేలం నిలిపివేయాలి

పీర్జాదిగూడ : మున్సిపల్ కార్పొరేషన్‌లో 2025 –26 నిర్వహించనున్న తై బజార్ వేలాన్ని నిలిపివేయాలని కోరుతూ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్పొరేటర్లు గురువారం మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావుకు వినతిపత్రం అందజేశారు.నిర్ణయించిన రుసుం కంటే ఎక్కువ వసూలు చేయడంతో చిరువ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోని తమ పాలకవర్గం రుసుం వసూలు ప్రక్రియను చేయకూడదని తీర్మానం చేశామని పేర్కొన్నారు. విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వేలం నిలిపివేసే దిశలో చర్యలు తీసుకోవాలని కోరామని పేర్కొన్నారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి

మల్కాజిగిరి, మార్చి 27: ఇండ్ల యజమానులు సకాలంలో పన్నులు చెల్లించాలని అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో ఇండ్ల యజమానులను నుంచి చెక్కులను డీసీ స్వీకరించారు. డీసీ మాట్లాడుతూ.. పన్నుల్లో రాయితీ 31న చివరి రోజని అన్నారు. ఆర్థిక సంవత్సరం రూ.36కోట్ల టార్గెట్‌లో ఆప్పటి వరకు రూ.32కోట్లు చేల్లించారన్నారు.

వడ్డీ రాయితీని వినియోగించుకోవాలి

శామీర్‌పేట : ఆస్తి పన్ను బకాయిదారులు వడ్డీ రాయితీని వినియోగించుకోవాలని తూంకుంట మున్సిపాలిటీ కమిషనర్ వెంకట గోపాల్ కోరారు. ఆస్తి పన్ను బకాయిదారులకు నోటీసులు ఇచ్చారు. బకాయి వడ్డీపై 90 శాతం రాయితీని ప్రభుత్వం కల్పించిందని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల వినియోగదారులకు సూచించారు.

అయ్యప్ప ఆలయానికి విరాళం

రామంతపూర్, మార్చి 27 : రామంతపూర్ అయ్యప్పస్వామి ఆలయం పునర్నిర్మాణానికి గురువారం రామంతపూర్‌నకు చెందిన సర్వ నరసింహ యాదవ్ కొమరమ్మ దంపతులు రూ.1,11,116 విరాళంగా ఇచ్చారు. దేవాలయ ప్రతినిధులు వారికి చెక్కు రూపంలో అందజేశారు. వారికి ఆలయ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

నార సంచుల పంపిణీ

మేడ్చల్, మార్చి 27 : మేడ్చల్ డిపో డ్రైవర్లు, కండక్టర్లకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని వాటర్ బాటిల్ పెట్టుకోవడానికి నారసంచులను డిపో మేనేజర్ సుధాకర్ గురువారం అందజేశారు. మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావు అసిస్టెంట్ ఇంజినీర్ స్నేహలత, సూపరింటెండెంట్ ఎస్.ఎన్ రావు, వెల్ఫేర్ బోర్డు సభ్యులు కిషన్, భూంరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి నిల్వలను కాపాడుకోవాలి

ఉప్పల్ : వరల్డ్ వాటర్ డే ని పురస్కరించుకొని చిల్కానగర్ కార్పొరేటర్, జీహెచ్ ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , వాటర్ వర్క్స్ జీఎం సంతోష్‌కుమార్, డీజీఎం రజనీ కాంత్ రెడ్డి తో కలిసి బ్యాంక్ కాలనీలోని జోషి విద్యానికేతన్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులతో 'సేవ్ వాటర్ సేవ్ లైఫ్ ' అంటూ ర్యాలీగా బయలుదేరి కార్పొరేటర్ కార్యాలయం నుంచి రాఘవేంద్ర నగర్ కాలనీ , బాలాజీ ఎంక్లేవ్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి కాలనీల్లో ఇంకుడు గుంతల మరమ్మతు, శుభ్రపరచి ఇసుక నింపే కార్యక్రమాలు చేపట్టారు. మారి ఫౌండేషన్ (మోడ్రన్ ఆర్కిటెక్స్ ఫర్ రూరల్ ఇండియా)వారు సహకారం అందించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకుండా జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, ఫొటో బాలు, అల్లిబిల్లి మహేందర్, మార్క శీను, శ్యామ్, కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి ,కౌశిక్, కాలనీ అసోసియేషన్ సభ్యులు రమణ గుప్తా, ఉదయ్, సోమేశ్, కేశవరెడ్డి, శ్రీధర్, కృష్ణమూర్తి,కెనడి, శ్రీనివాస చారి, సిద్ధేశ్వర్, సత్యనారాయణ రెడ్డి, మారి ఫౌండేషన్ కో –ఆర్డినేటర్ వెంకన్న, జోషి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ జగదీశ్ జోషి, అరవింద్ జోషి, జోషి విద్యా నికేతన్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, విద్యార్థులు

అక్రమ నల్లా కనెక్షన్లపై కొరడా

మేడ్చల్ : అక్రమ నల్ల కనెక్షన్ల పై మున్సిపాలిటీ కొరడా ఝుళిపించింది. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి లో గురువారం మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది అక్రమ నల్లా కనెక్షన్ల ఫిర్యాదుపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పలువురు ఇళ్లల్లో ఒకటికి మించి కనెక్షన్లు ఉన్నాయని, వాటిలో కొన్ని అక్రమంగా తీసుకున్నట్టు గుర్తించారు. ఆ కనెక్షన్లను తొలగించారు.

బస్‌సౌకర్యం కల్పించడం ప్రభుత్వ బాధ్యత

రీజనల్ మేనేజర్ పవిత్రకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి : ప్రజలకు బస్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని అల్వాల్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సికింద్రాబాద్‌లోని జూబ్లీబస్ డిపో వద్ద ఆర్టీసీ కార్యాలయంలో రీజనల్ మేనేజర్ పవిత్రకు అన్నిరూట్లలో బస్ సౌకర్యం కల్పించాలని నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. మల్కాజిగిరి నియోజక వర్గంలో గతంలో ఆపివేసిన రూట్లతో పాటు కొత్తగా డివిజన్లలోని కాలనీలకు బస్‌ల సౌకర్యం కల్పించాలని ఇప్పటికే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతిపత్రం అందజేశారన్నారు. ఇప్పటికే కుషాగూడ డిపో ఆర్టీసీ అధికారులు ఎమ్మెల్యేను కలసి బస్ రూట్ల పరిస్థితిపై అధ్యయంనచేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు బస్సులు తిరగడం ప్రారంభించలేదన్నారు. రీజనల్ మేనేజర్ పవిత్రను కలసి వినతిపత్రం అందజేసి చర్చలు జరిపామని, అధికారి సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, రమేష్, అనిల్‌కిశోర్, రాముయాదవ్, యాదగిరిగౌడ్, భాగ్యనంద్‌రావు, సాయిగౌడ్, శరణగిరి, రాజేశ్, దీనేశ్ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సమావేశం

సమావేశానికి హాజరైన ప్రతినిధులు

ఉప్పల్, మార్చి 27 : ఉప్పల్ సూర్యనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ (టాస్కా) మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా జనరల్ బాడీ సమావేశం గురువారం జరిగింది. సమావేశం జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన వహించారు. టాస్కా రాష్ట్ర అధ్యక్షులు బి.నరసింహ రావు, జిల్లా కార్యదర్శి పి.ఎస్.ఎన్ చౌదరి, ఘట్‌కేసర్ మండలాధ్యక్షుడు తోట రంగయ్య హాజరైనారు. రాష్ట్ర అధ్యక్షులు నరసింహ రావు మాట్లాడుతూ.. వయోధికుల పోషణ, రక్షణ చట్టం–2007 ప్రాధాన్యత వివరించారు. ప్రభుత్వాలు వయోధికులపై నిర్లక్ష్యంగా ఉందన్నారు.కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఉచిత బస్సు, ,ఉచిత న్యాయ సలహా విభాగం ఏర్పాటు చేయాలన్నారు. ఓల్డేజ్ హోంలో వయోధికుల స్థితి గతుల గురించి సమీక్ష జరపాలని, బస్ షెల్టర్స్ నిర్మించాలని ఆర్టీసీ అధికారులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ తరపున వినతి పత్రం సమర్పించాలని.సింగరేణి రిటైర్డ్ కార్మికులు, ఇతర రంగ పెన్షనర్స్ సమస్యలపై ఉద్యమించాలని తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, సంయుక్త కార్యదర్శి గీస కనకయ్య, కొట్టే మల్లయ్య, ఎం.రాజా నర్సు, చుక్కల నర్సయ్య, సత్యనారాయణ, వెంకట్ రెడ్డి, రాజు, జి.వి.రాజీ రెడ్డి, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

'రాజీవ్ యువ వికాసం'కు దరఖాస్తు చేసుకోండి

మేడ్చల్ / శామీర్‌పేట : రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులు మీ సేవ కేంద్రాల్లో ఏప్రిల్ 5 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వసంత లక్ష్మి, మూడుచింతపల్లి ఎంపీడీవో గీతా రెడ్డి కోరారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల వార్షికాదాయం రూ.1,50 లక్షల లోపు ఉండాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21–55 ఏండ్ల లోపు, వ్యవసాయ, అనుబంధ రంగాల పథకాలకు 21–60 లోపు ఉన్నవారు అర్హులని తెలిపారు. అభ్యర్థులు మీ సేవ లో దరఖాస్తు చేసుకున్న తర్వాత నిజ ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

నిబంధనలకు అనుగుణంగానే నిర్మాణాలు

నేరేడ్‌మెట్ : నిబంధనలకు అనుగుణంగానే ఇండ్ల నిర్మాణాలు చేపట్టినట్లు మిర్యాలగూడ చిన్మయిమార్గ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. గురువారం విలేకర్ల సమావేశంలో అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. కాలనీకి చెందిన శ్రీరామ్ యాదవ్ రోడ్డు ఆక్రమణకు పాల్పడి నిర్మాణాలు చేపట్టామని ఆరోపించడంలో నిజంలేదన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్‌పై ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. శ్రీరామ్ యాదవ్ అసోసియేషన్ పేరు మీద కాలనీవాసుల వద్దనుంచి డబ్బులు డిమాండ్ చేయడం, బెదిరింపులకు పాల్పడడం చేసినందుకు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు అయిందన్నారు. చి ఆయనను అసోసియేషన్ నుంచి తొలగించామని చెప్పారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం కాలనీలో రోడ్డు ఆక్రమణకు గురైనట్లు హైడ్రా, జీహెచ్ఎంసీకి తప్పుడు ఫిర్యాదులు చేశాడని మండి పడ్డారు. అధికారులకు పూర్తి ఆధారాలతో వివరణ ఇచ్చామని వారు చెప్పారు. తమదే అసలైన అసోసియేషన్ అని మా అసోసియేషన్ పేరు వాడుకుంటున్న శ్రీరామ్ యాదవ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో రోడ్డు వెడల్పు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు అధికారులకు సహకరిస్తామని సభ్యులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు దీన్‌దయాల్ , ఉపాధ్యక్షులు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి ఏవీ యువరాజ్, కోశాధికారి స్వరణ్ కుమార్ పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న చిన్మయి మార్గ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

మేడ్చల్ : మేడ్చల్ మాజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో మేడ్చల్, పూడూర్, కిష్టాపూర్, రాయిలాపూర్, గిర్మాపూర్, అత్వెల్లి మసీదుల్లో ఇఫ్తార్ విందుకు పండ్లు పంపిణీ చేశారు. ముస్లిం కుటుంబాలకు పిండి వంటకాలకు సంబంధించి చక్కెర, నూనె, నెయ్యి, గోధుమ పండి, డ్రై ఫ్రూట్స్ తో కూడిన 1000 కిట్లను అదంజేశారు. కార్యక్రమంలో నాయకులు మొనాక్, సయ్యద్ లాయక్ అలీ ఆరీఫ్, సయ్యద్ ఇనాయత్ అలీ, జమాల్, అష్రాఫ్, ముఖీద్, ఖాన్ పాల్గొన్నారు.

ఈద్గాలో పారిశుధ్య పనులు

ఉప్పల్ : రంజాన్ సందర్భంగా ఎర్రకుంట ఈద్గాలో రెండువేల మంది ముస్లింలు ప్రార్థనలు చేయనున్న నేపథ్యంలో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ పారిశుధ్య పనులు ప్రారంభించారు. ప్రత్యేక చొరవ తీసుకొని ఈద్గా మొత్తం శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టారు. సిబ్బంది నరేశ్, నాయకులు సాయి జన్ శేకర్,దాసరి కర్ణ, మంగోల్ శివకుమార్, కట్టబుచ్చన్న గౌడ్, వాసు కెప్టెన్‌పాల్గొన్నారు.